పోలీసెంకటసామి సరిగ్గా సాయంత్రం అరు గంటలకు బస్సుస్టాండు దగ్గరకు వస్తాడు. అప్పటికి గ్నానపెసూనాంబ డ్యూటీ దిగిపోతుంది. ఇద్దరూ కలిసి "ఇక్కడ చెరుకురసం అమ్మబడును" అన్న బోర్డు దగ్గరకు వస్తారు. చెరుకురసం తీసే మిషను 'టక్కూటక్కూ' మంటూ శబ్దం చేస్తుండగా, రసం అమ్మే మీసాలప్పలకొండ చెమటలు కారుస్తూ మిషనులా తిరుగుతూ, గ్లాసుల్లో అయిసు కలుపుతూ హానా హైరానా పడుతుండగా, వయ్యారంగా ఓ పక్కన నుంచుని "ఏంవోయ్ అప్పలకొండా, ఎట్టా వుందేటి ఇయ్యాల యాపారం?" అంటూ ముందుగా కుశలప్రశ్నలు వేసి, "వాన్ బై టూ రసం కలుపు గురూ!" అంటూ అర్డరిస్తాడు వెంకటసామి, ఎర్రటోపీ తీసి చేత్తో పట్టుకుని.

# పోలీసు పాఖీసరా!

ఆ రోజూ అట్లాగే అన్నాడు వెంకటసామి. గ్నానపెసూనాంబ ఆ మాట విని నవ్వీనవ్వకుండా నవ్వింది. నవ్వుతున్నప్పుడు ఆ పిల్ల బుగ్గలు సొట్టలు పడ్డాయి. కళ్ళు తళ్ళుక్కలాడాయి.

"ఎందుకేటి నవ్వుతుండావ్?" వెంకటసామి కోపాన్ని అభినయించాడు.

"సెరకు రసానికే ఇంత సోకు సూపిత్తన్నావ్. కొబ్బరిబోండాం కొట్టిత్తే ఇంకేటి సూపిత్తావో అని!"

"కొబ్బరిబొండాలూ గట్రా మనం కొట్టించం?"

"అదేం పాపం? అయేం ఇసపు నీళ్ళా?"

"కాదే. అవి మనలాంటోళ్ళకాదు—సుగరునోళ్ళకు! మనకేటీ దర్జాగా సెరుకు రసం తాగుతాం. తీపి తింటాం. పనస తొనలు నంజుకుంటాం."

"ఓయబ్బో!" పెసూనాంబ మెటికలు విరిచింది. మెటికలు విరుస్తున్నప్పుడు ఆమె ఎత్తైన వక్షస్థలం ఎగిరెగిరి పడింది. "ఆడికి దొరగారెన్నిసార్లో తీపి పెట్టేసినట్టు పనస తొనలు కొనెట్టినట్టు...."

వెంకటసామి ఆమెకు దగ్గరగా జరిగి చెవులో గుసగుసలుగా అన్నాడు "తీపెట్టలేదూ నీకు?.... అబద్ధాలాడమాక. ఎన్నిసార్లు ముద్దెట్టలేదు నిన్ను?"

ముద్దుమాట వినగానే ఆ ముద్దరాలికి సిగ్గుముంచుకొచ్చింది. చెరుకురసం గ్లాసు తీసుకొని స్తంభం పక్కకు తప్పుకుంది.



"కనిస్టేబిలుగారు జోకులు దంచేస్తున్నారేటి. మా స్వీపరు పిల్ల మెలికలు తిరిగిపోతన్నాది." అన్నాడు అప్పలకొండ, తలెత్తి అవతలివేపు చూసి. అర్థమైందన్నట్టుగా కనుకొప్పు అల్లల్లాడించి. యాంత్రికంగా బల్ల అవతల నిలబడ్డ ప్యాసింజరుకు చెరుకురసం గ్లాసందిస్తూ.

ఆ ప్యాసింజరు ఆ గ్లాసందుకోలేదు. అతను మొహం గంటుపెట్టుకున్నాడు. ఫుల్ సూటులో వున్నా, సూటంతా నలిగిపోయి వుండడంతో, మనిషి హుందాగాలేదు. పక్కకు జారుతున్న మీసాలు, ముక్కుమీద నిలవనంటున్న చత్వారపు కళ్ళజోడు. అటూ ఇటూ వ్యాపిస్తున్న బట్టతల కనబడకుండా నెత్తిమీద వున్న నాలుగు వెంట్రుక

## కొండముది శ్రీరామచంద్రమూర్తి

లనూ సరిచేసుకున్నాడు.

కష్టమరు గ్లాసందుకోకపోవడంతో అప్పలకొండ ఆశ్చర్యపోతూ ఇటు తిరిగాడు. తనవేపు తిరిగిన చెరుకురసం షాపు యజమానిని చూస్తూ అడిగాడు సూటు వేసుకున్నాయన.

"ఏమయ్యా ఇక్కడేదన్నా పోలీసుస్టేషనుందా దగ్గర్లో?" ఆ ప్రశ్న వేసింతర్వాత గ్లాసందుకొని సిప్ చేశాడు చెరుకు రసాన్ని.

"ఎదురుగా వెంకటసామిగార్ని పెట్టుకుని చేసనెందుకు సార్?" అప్పలకొండ ఎదురు ప్రశ్న వేశాడు.

సూటు మనిషి మొహమంతా చెమట. వాలకంలో ఆదుర్దా. "వెంకటస్వామెవరు? ఓహో ఈ కానిస్టేబుల్‌గారా? సార్, నా సూట్‌కేస్ పోయింది సార్. ఐ వాంట్ టు రిపోర్ట్" అన్నాడు.

"ఏవిటీ? సూట్‌కేస్ పోయిందా?"

"అయ్యయ్యొ-ఎప్పుడు-ఎక్కడ?"

"అందులో ఏవన్నా డబ్బుందా?"

"ఎనీ వేల్యుబుల్స్....?"

"ఏ రంగులో వుందీ ఆ సూట్‌కేసూ?"

"పెద్దదా. చిన్నదా?"

"ఖరీదైందా. మామూల్దేనా?"

రకరకాల ప్రశ్నలు. వింత వింత కంఠాలు. కుతూహలంగా చూసే కళ్ళు. ఆశ్చర్యంలో తెరుచుకున్న నోర్లు. పాపం అంటూ జాలి. 'పోతేపోయిందిలే' అన్న నిర్లక్ష్యం. ఈ హడావిడిలో గ్యానపెసూనాంబ స్తంభం చాటునుంచి ఇవతలకువచ్చి. వెంకటస్వామివేపు చూస్తూ. "పాపం పెద్దింటాయన్లా వుండాడు.మనూరుమడిసి కాదులా వుంది." అన్నది సానుభూతి కంఠంతో.

"బస్సులో దొంగోడుంటాడు. ఎవుడో ఉషారైనవాడు సంకనెత్తుకుని సల్లగా దిగేశాడు" అన్నాడు వెంకటసామి సానుభూతి విరహితంగా.

"లేదు. లేదు. బస్సులో పోలేదు. దిగింతర్వాతే పోయింది" అన్నాడు సూటు వేసుకున్న.సూటుకేసు పోగొట్టుకున్న పెద్దమనిషి.

"అవునూ ఇందాక కసవూడుస్తున్నప్పుడు. ఆ సివర క్యాంటీను ముందర కిళ్ళీకొట్టుకాడ నూసుపేపరు సదువుతూ మీరే కదూ నుంచుని వుందీ? అప్పుడు మీకాడ సూటుకేసు సూసినట్టే గ్నాపకమే!" అన్నది ఆలోచిస్తూ గ్నానపెసూనాంబ.


"ఛల్ వల్లకుండు! కనిస్టేబిలు శ్రీనాట్ శ్రీ ప్లాట్‌ఫాంమీదుండగా అది జరగడానికి ఈల్లేదు. ఊహు జరగదుకాక జరగదు. ఆ జెంటిల్‌మేన్స్ సూట్‌కేసు రూటు బస్సులోనే పోయుండాల" అన్నాడు వెంకటసామి ఖండితంగా. అన్న తర్వాత చార్మినార్ సిగరెట్టు ఒకటి వెల్గించాడు. గుప్పున పొగ వదిలాడు. సూట్‌వాలావేపు చూస్తూ అడిగాడు."ఎక్కణ్నుంచొస్తున్నార్ సార్?"

"విశాఖపట్నం నుండి!"

"మీరెం చేస్తుంటార్ సార్?"

"యూనివర్శిటీలో ప్రొఫెసర్ని?"

ఆ మాట వినగానే పోలీసు వెంకటసామి ఎటెన్షన్‌లోకి వచ్చాడు. ఎర్రటోపీ నెత్తిన పెట్టుకున్నాడు. జేబులో నుండి నోట్‌బుక్ బయటకితీశాడు. బాల్‌పాయింటు పెన్ను చేతబుచ్చుకుని. "డిటెయిల్స్ చెప్పండి సార్!" అన్నాడు.



బయట ఆకాశం మేఘావృతంగావుంది. గోదావరి మీదినుండి చల్లని గాలి తెరలు తెరలుగా వస్తోంది. రాజమండ్రి బస్సు స్టాండు ఊరికి దూరంగా వున్న కారణాన. రద్దీ పెద్దగా లేదు. నువ్వు ఎక్కదల్చుకున్న బస్సు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు అన్న సత్యం తెలిసిన వృద్ధులు కొందరు నోట్లో ఎర్రగా కాలుతున్న చుట్టలతో కునికిపాట్లు పడుతున్నారు. ఇంకా దీపాలు వెలగలేదు. బయట రిక్షాలు బద్ధకంగా ఆవులిస్తున్నాయి.

"వాల్తేర్నుండి వస్తున్నాను. గుంటూరు వెళ్తున్నాను. నాగార్జున యూనివర్శిటీకి. ఈ ఊళ్ళో నాకో ఫ్రెండున్నాడు. ఇక్కడ కాలేజీలో లెక్చరరు. ఇక్కడేవో శిల్పాలు బయట పడ్డాయన్నారు కొత్తగా. ఓ దేవాలయం కూడా బయట పడ్డదిటగదా? ఆ శిల్పాల్ని చూసినట్టుంటుంది. మా ఫ్రెండునీ కలుసుకున్నట్టుంటుంది అని ఇక్కడ జర్నీ బ్రేక్ చేశాను. కాఫీ తాగుదామనిపించింది. అటు నడిచాను. ఇంతలో లోకల్ న్యూస్ పేపరు కనిపించింది. ఏవిటో విశేషాలని హెడ్డింగులు చూస్తున్నాను. ఇంతలో ఈ విశేషం జరిగింది."

"ఆ పేపరు సూడకున్నా. సూటుకేసు పోయుండేదికాదు" గ్నానపెసూనాంబ అన్నది.

"సూటుకేసుచ్చుకుని సరాసరి క్యాంటీన్లోకి పోయున్నా బావుండేది!" అప్పలకొండన్నాడు.

వెంకటసామి అవునన్నట్టుగా తలపంకిం

## వెలుగుల పంగీతం!

దీపావళి!
నువ్వు వెలుగు సంగీతాన్ని వినిపించే మురళివి
నువ్వు వెలుగులు విరజిమ్ముతూ పేలే మతాబుల రవళివి
వత్సరానికో రోజున ఆ గొంతుకలో వినబడే రమ్య
జావళివి

ఈ జీవితం పాతాళాలలో పాడబడే పాటవి.
విషాదాన్ని విడదీసి ఆనందాన్నిచ్చే అందాల మూటవి
చీకట్లను అతలాకుతలంచేసి వెలుగుల్ని విరిసే వెల్లివి
నిండైన వెలుగు కళతో బిడ్డల్లా మనసారా దీవించే
తెలుగు తల్లివి.

—చిట్యాల రవీందర్

## వెళ్ళిపొండి ! వెళ్ళిపొండి !

నగరం
 నాగరికత
ఊసరవెల్లి
కిరణాల్ని మెలేసి, వలలా చేసి
ఉషస్సుని ఒడిసి పట్టేద్దామని
దేహాల కొమ్మల్లోంచి
దాహాల చివుళ్ళల్లోంచి
ప్రొద్దు తిరుగుడు మొగ్గయి పుష్పించి
ఎన్నెన్నో మోడు తనాల వనాల
 నిరీక్షణల
విరహ విప్లవ శ్రమ వసంతాన్ని
హస్తగతం చేసుకుని
తోటలు, తూనీగల్ని
పువ్వులు, పరిమళాల్ని
వెన్నెల్ని, ఆకాశాన్ని
సీక్రెట్‌గా మార్కెట్ చేస్తుంది
శరీరాల్ని ఒరి తీసి
శవాల్ని ఊరేగిస్తుంది
కోయిల కీల్ను విప్పి
ట్రాన్సిస్టర్లని దిగేస్తుంది
ప్రాపంచిక సౌఖ్యం విసర్జించి
పునర్జీవించి పునీతమౌదామని
ప్రేమ—
మనిషి మస్తిష్కంలో మూర్ఛ
 పోతుంది
ఇంకెందుకూ
వెళ్ళిపొండి ఓ కెమీలియన్
 పూవుల్లారా!
మా కృత్రిమ ఎగ్జిబిషన్ వసంతాల
విద్యుత్ వెన్నెల వనాల్లోకి
వెళ్ళిపొండి
వెళ్ళిపొండి !

నెక్కలపూడి ఉషారాణి

చాడు! "ఊఁ ! సూట్‌కేసెట్లాంటిది ప్రొఫెసరుగారూ?" "వీఐపీ. సూట్‌కేసయ్యా బాబూ! మా మూడో కూతురు బారసాలకు. మా బావమరిది వాళ్ళక్కయ్య కిచ్చాడు— వాసేవ్, నా మేనకోడలి గొన్లూ, బంగారపు వస్తువులూ ఎంచక్కా ఇందులో పెట్టుకో అని!'

"అయ్యయ్యో. ఇప్పుడూ వున్నయ్యా అందులో ఆ బంగారపు వస్తువులు !" ఒక ముసలావిడ ఆత్రుతగా అడిగింది.

"లేవమ్మా తల్లీ !" విసుగ్గా అన్నారు ప్రొఫెసరుగారు. "యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్‌కు వెళ్తున్నాను కదా, చేతిలో కాస్త డిగ్నిఫైడ్‌గా వుంటుందని పిల్ల గొన్లు తీసేసి, నా గుడ్డలు నాలుగుపెట్టి, మా ఆవిడ నాకిచ్చి పంపించింది దాన్ని !"

"ఎంత మంచావిడో ఆవిడ!" వింటున్న వాళ్ళలో ఒకరన్నారు.

"అట్లా పంపించకుండా వున్నా బావుం డేది?" మరొకరు పైకే అనుకున్నారు.

బస్సు స్టేషన్లో ఒక్కసారిగా గుప్పున దీపాలు వెలిగాయి. ఒకే సారి మూడు బస్సులు గొడవగా స్టాండులోకివచ్చి గీపెడుతూ ఆగిపోయాయి. ఉన్న నలుగురూ వాటిమీదకు ఎగబడ్డారు. ఉండం డుండండి. అయ్యొఅయ్యొ యీ రాస్కెల్ ఆడకూతురు కనబడదంలా.... ఆ య్యో అయ్యో నా కాలు నా కాలు.... బాబూ జేబులు జాగర్త. రాజమండ్రీ బాబూ ఇది, రంగు బట్ట కట్టవద్దు.ఏయ్ ఇది నా సీటు.... నీదేం కాదు నాదే నేను కర్చీఫ్ వదేశాను చూడు అల్లక్కడ.

ఎన్నో విరిగిన వాక్యాలు.... ఆ వేళ తంతాలు. ఎవరి తొందరలో వారు వీడ్కోలు,



కన్నీళ్ళు. ప్రొఫెసరుగారి చుట్టుపక్కల జనం ఖాళీ అయ్యారు. కాని స్టేబిలూ, స్వీపరు పిల్లా, చెరుకురసం అప్పలకొండా మాత్రం మిగిలారు.

"ఎర్రటి వీఐపీ.సూట్‌కేసు. ఒక్క గీతైనా పడలేదు. కొత్త రంగు, మాయలేదు" ప్రొఫెసరు విచారంగా ప్రకాశంగా అన్నాడు.

"ప్రొఫెసరుగారూ, మీరిదో మూడు నాల్గు రోజులు వుంటారేటి? ఆ సూట్‌ కేసట్టుకెళ్ళిన కేడీగాణ్ని, కోడిపెట్టను రెక్కలిర్చి లాక్కొచ్చినట్టు, ఆణ్ని మెడట్టుకుని తమరున్న కాడికి తోలుకొచ్చేత్తాను."

"నీకు తెలుసా వాడెవడో?" ప్రొఫెసరు కంఠంలో ఆశ.

"తెలీకపోతే కనుక్కుంటాను బాబూ ! నా సంగతి తమకేటి ఎరుక ? టూ టౌన్ పోలీస్‌స్టేషన్లో త్రీనాట్ త్రీ అంటే హెడ్డు గారికి, యస్ ఐ గారికి, ఎంత గౌరవం, ఎంత రెస్పెక్టూ, నాను లేకపోతే అస్సలు ఊసనేదీ ?"

"ఓస్సోసి.... లేత లేత సొరకాయలు తెగకోసేత్తన్నావే, అంత మొగాడివి.ఇంత దాకా నువ్వే ఆ హెడ్డు వెందుకు కానేకపోయినావో....?"గ్నానపెసూనాంబ వెక్కిరించింది.

"అయ్యేవోణ్నే, అశ్శెవురో పిటీసనెట్టకపోతే...." వెంకటసామి ఉడుక్కున్నాడు.

"ఏవని పెట్టారు గురూ ?" అప్పలకొండ అడిగాడు కుతూహలంగా.

"నాను లంచాలుచ్చుకుంటానట ! పచ్చకోక కనిపిత్తేసాలు పిచ్చెత్తిపోతానంట.... ఏటేటో రాశారు దొంగనా కొడుకులు ! ఆళ్ళు రాసీయడమూ, పైవాళ్ళు యస్.యస్ అంటు గొర్రెల్లా తలకాయ లూపేయడమున్నూ....ఎదవలోకమై పోనాది!" అతని నోట్లో సిగరెట్టు ఆరిపోయింది. ప్లాట్‌ఫారం దిగువకు వెళ్ళి తుపుక్కున ఉమ్మేసి వచ్చాడు.

ఆ మాటలు వినగానే ప్రొఫెసరు ఒక క్షణంసేపు ఆలోచించాడు. "ఏవమ్మా— నీ పేరేమిటో తెలీదు" అన్నాడు గ్నానపెసూనాంబతో.

"గ్నానపెసూనాంబంటారెండి.మా ఆయనేమో గ్నానం అని పిలుత్తాడు. ఆడు మున్సిపాలిటీలో డ్రైవరు పని సేత్తాడు బాబూ! మా అమ్మేమో పెసునా అని పిల్చేదండి— సొన్నాళ్ళకితంలే బాబూ - అది బతికున్నప్పుడు! ఇక్కడాళ్ళు మాత్రం సీపరు పిల్లా అని పిలుత్తుంటారండి!"

"అట్లాగా! చాలా మంచి పేరు!" అన్నాడు ప్రొఫెసరు. ఆ చిన్న పొగడ్తకే ఆవిడ మొహం ప్రకాశవంతమైంది.

# సంతానం లేనివారు సంతానం పొందుటకు—సంప్రదించండి



**ప్రముఖ సంతాన్ & ఫ్యామిలి కంట్రోలింగ్ స్పెషలిస్టు**

**డాక్టరు శ్రీమతి అండ్ శ్రీ చాగంటి రంగయ్య చౌదరి**

'ఒక కుటుంబమునకు ఒకే బిడ్డ' డాక్టరు చౌదరి నినాదమునకు చేయూతనిచ్చి మన దేశం క్షేమమును, మీ కుటుంబ క్షేమమును కోరి చిన్న కుటుంబముగా తయారవుటకు మరియు జీవితంలో అసలు సంతానంరాదని నిరాశచెందియున్న అనేకులు డాక్టర్ చౌదరి గారి వైద్య నిపుణతతో దేవుని కృపతో సంతానవంతులైన అనేకమందిసాక్ష్యములు కలవు. మీకు సంతానము కల్గువరకు ఉచితంగా మందులు ఇవ్వబడును, తదుపరి మీరు చార్జి చెల్లించే ఈ గ్యారంటీ వైద్యమునుపొందండి, సంతానవంతులు అవండి, స్త్రీ పురుషులలో లోపించిన యవ్వనశక్తిని తిరిగి పొందుటకు మరియు ఏ కారణము వల్లనయినా బహిస్టు ఆగియున్న స్త్రీలకు డి అండ్ సి ఆపరేషన్‌తో నిమిత్తం లేకుండా సుఖవంతమైన గర్భస్రావము (ఎబార్షన్) కొరకు మరియు నిరోధ్ లూపు ఆపరేషన్‌కు భయపడువారికి వాటితో నిమిత్తం లేకుండా ఒకే బిడ్డతో వుంటూ తిరిగి మీ కోరిక ప్రకారమే బిడ్డనుపొందే ఈ చక్కని అవకాశము కొరకు సంప్రదించండి.

కన్‌సల్టేషన్ ఫీజు : రు. 25

ప్రతిరోజు ఉదయము 8 గంటల నుండి రాత్రి 8గంటలవరకు **జీసస్ నర్సింగ్ హోమ్**. ఫోన్ నెం. 1. పోస్టాఫీసు ఎదురుగా, హనుమాన్ జంక్షన్, ప॥గో॥ జిల్లా (A. P.) (హనుమాన్ జంక్షన్ వచ్చుటకు విజయవాడ. ఏలూరు. గుడివాడ, నూజివీడుల నుండి ప్రతి అర్థ గంటకు బస్సు వసతి కలదు.)

VANI/ELR.


ప్రొఫెసరు దగ్గిరకు వచ్చి అతనివేపే చూస్తూ, "ఏటి బాబూ, ఏటో సెప్ప బోయారు?" అని అడిగింది.

ఆవిడను ఆ ప్రొఫెసరు కొంచెం అవతలకు తీసుకువెళ్ళాడు "నువ్వూ ఆ శ్రీనాట్ర్రీ మొగుడూ- పెళ్ళాలనుకున్నాను!" అన్నాడు ఉపోద్ఘాతంగా.

"అందరూ అట్టాగే అనుకుంటారు బాబూ! ఆడంటే నా కిట్టం. నానంటే ఆడి కిట్టం. ఇట్టపుంటే ఇట్టం. అంతే! ఇద్దరం ఊసులాడుకుంతాం, పరాసికాలాడుకుంతాం, ముట్టుకుంతాం, ముద్దులాడుకుంతాం. కానీ తప్పు ఆడూ సెయ్యడు. నానూ సెయ్యను. సిన్నప్పటేల్నుంచీ వొకచోట పెరిగిన జీవాలం బాబూ మేము!" ఆవిడకంఠం బరువుగా ధ్వనించింది. ఆ వదనం గర్వంతో వెలిగింది.

"చాలా సంతోషం జ్ఞాన ప్రసూనాంబా! ఒక చిన్న పని నువ్వు చేసిపెట్టాలి!"

"ఏటి బాబూ యిది?"

"ఇంద ఈ రూపాయుంచుకో! పూలు కొనుక్కో. కానిస్టేబిలు శ్రీనాట్ర్రీతో చెప్పు. ఆ సూట్‌కేసు నెలాగైనా వెతికి నాకందించేయ్‌మని!" ప్రసూనాంబ ఆ రూపాయి తీసుకోకుండా అన్నది.

"అంతయిదై పోతారేటి బాబు! అందులో గుడ్డలేకదా వున్నయ్యన్నారు తమరు?"

"గుడ్డలన్నమాట నిజమే! కానీ ఆ పెట్టె లేకుండా యింటికి వెళితే మా ఆవిడ ఎంతో బాధ పడుతుంది." ఆ మగవాడి బాధ అర్థమైన ఆ ఆడపిల్ల, కానిస్టేబిలు వెంకటసామి దగ్గరకు వెళ్ళి, "మావా! ఆ సూట్‌కేసు నెట్టాగైనా నువ్వు ఎతికి పట్టుకోక తప్పదు మావా!" అన్నది అర్థింపుగా.

"ఎతికి పట్టుకుంతానని మాటిచ్చి నాను కాదుటే....?"

"ఉత్తుత్తి మాట కాదు. గట్టి మాట కావాలి."

"అయితే అందుకేటి సేమంటావ్? నిన్ను ముద్దెట్టుకుని, నీ సెంప మీద వొట్టెట్టుకోమంటావేటి!"

"ఒట్టుకున్నావు లేవో — కబుర్లకేం తక్కువనేదు. విన్నవాళ్ళు నవ్విపోగల్రు!"

"ఆళ్ళెవురో నవ్వితే నాకేటి సిగ్గు?"

"నీకు సిగ్గునేదులే: ముందా బాబును టేసనుకు తీసుకెళ్ళు. నీ హేడ్డును టేసను బుక్కులో నోటుసేసుకోమను. ఆ కేడీ ఎదవ ఏడ దాగున్నాడో ఎతికి పట్టుకుని, అ పెట్టి నా బాబు కిప్పించి! పాపం ఆ అయ్య పెట్టినేకుండా పెళ్ళాం మొగం సూడనేడు!"

ఆ తర్వాత గ్నానపెసూనాంబ ప్రొఫెసరుతో అన్నది: "నే ఎళ్ళొత్తానయ్యా. నీ పెట్టి దొరుకుద్దిలే— దిగులుపడమాక. మావ మాటంటే గవర్నమెంటు ముద్ర ల్లాంటిది!"

"కాసేపుండరాదటే?" వెంకటసామి లాలనగా అన్నాడు.

"సరసాలకేంలే—ముందా అయ్య సంగతి సూడు. ఇంటికాడ నా మొగుడు ఆవురావురుమని ఆకలితో వుంటాడు. పాపం, ఆడిఉసురు నేనెందుకు కట్టుకోవాలి?"

ముగ్గురు మగవాళ్ళకూ వీడ్కోలు చెప్పి, పయటచెంగును సుతారంగా గాలిలో ఎగరేస్తూ గ్నానపెసూనాంబ వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిపోగానే స్టేషనంతా వెలవెల బోయినట్లయింది. "నేనూ ఎల్తున్నా. ఇయ్యాల్టికి బేరం సాల్లే!" అంటూ అప్పలకొండ షట్టరు దించేయబోయాడు.

"సలిసలిగా వుందిగదా, ఇంటిదగ్గర ఆడదానిమీద మనసైనట్టుంది!" అన్నాడు శ్రీనాట్ర్రీ ఎకతాళిగా.

"నీకంటే ఇంటిదగ్గర ఆడదిలేదు. అప్పాసెల్లెళ్ళూ లేరు. గ్నానపెసూనాంబను మనువాడదామనుకున్నావ్, కుదర్లేదు. వొంటిబట్ట రామలింగడ్లా మిగిలిపోనావ్. నాకా ఖర్మేం లేదు!" అంటూ అప్పలకొండ నవ్వుతూ అని, షాపుకట్టేసి తానూ వెళ్ళిపోయాడు.

"రండిసార్!" అంటూ వెంకటసామీ బయల్దేరాడు. వెంకటసామి వెనకాలగా ప్రొఫెసరు.

టూ టౌన్ పోలీసుస్టేషన్లో కంప్లెయింట్ దాఖలుచేయడం పూర్తయింది. ఆ తతంగమంతా పూర్తయేసరికి రాత్రి తొమ్మిదయింది. బయట సన్నసన్నగా చినుకులు.

"ఇపుడు యెక్కడి కెళతార్సార్? ఈ రాత్రికేదన్నా లాడ్జింగులో వుండి...."

అప్పలకొండ మాటకు మధ్యలోనే అడ్డు వచ్చాడు ప్రొఫెసరు. "ఛీ! ఛీ! ఛీ! లాడ్జింగులా?....రాజమండ్రిలోనా!....నోనో....దే ఆర్ బ్రోతల్ హౌసెస్!" అన్నాడు ఈసడింపుగా.

"అదేమిటార్సార్...డీసెంట్ లాడ్జీలెన్నో వున్నాయి. మీ రట్లా అనకూడదు!"

"డీసెంట్ అన్నావంటే, ముదము వారికి ఆముదము మనకు. ఆ ఆముదాన్ని నేను భరించలేను. నా ఫ్రెండున్నాడుకదా, వాడి దగ్గరకు వెళతాను!"

"మీ ఇష్టం సార్!"

"నా ఇష్టం సరే. ప్రసూనాంబకు పువ్వులు కొనుక్కోమని వో రూపాయివ్వబోయినా తీసుకోలేదు. ఇంద నువ్వు తీసుకో, టీ తాగు. నా పెట్టి మాత్రం రేపటికి వెతికిపెట్టు. ప్లీజ్....!"

"రూపాయి బిళ్ళ నాకు ఎందుకు అయ్యగారూ?" శ్రీనాట్ర్రీ బరువుగా అన్నాడు.

దీపావళి శుభాకాంక్షలతో
బ్రహ్మాండమయిన ధరల తగ్గింపు
ఉషా ఫేన్లు
మరియు
ఉషా కుట్టు మిషన్లు
ఈ సదవకాశాన్ని వినియోగించుకోండి.
సులభ వాయిదాల పద్ధతిలో కూడా మిషన్లు లభించగలవు
వివరాలకు
మెస్సర్స్ జి. రాధా
ఉషా ఆథరైజ్డు డీలర్సు
శ్రీ వెంకటేశ్వర దేవాలయం ప్రక్కన,
కమాన్ బజార్,
ఖమ్మం.

"ఆ రూపాయెట్టి మీరే చాయ్ తాగండి. వెళ్ళండి. రేపు రండి!"

ఆ ప్రొఫెసరును వరండా ప్రక్కనే వదిలిపెట్టి వెంకటసామి వెళ్ళిపోయాడు. వెంకటసామి ఆ రూపాయి నెందుకు వద్దన్నాడో ఆ ప్రొఫెసరుకు అర్థం కాలేదు.

ఆ విషయాన్నే ఆ అర్థరాత్రి అతికష్టం మీద సీతంపేటలో పేపరుమిల్లు దగ్గరున్న తన స్నేహితుడి ఇలు కనుక్కొని, ఆ స్నేహితుడిచ్చిన లుంగీ కట్టుకుని, అతను పెట్టిన భోజనంచేసి, పక్కవేసిన పరుపుమీద పడుకోబోతుండగా కంప్లయినింగ్‌గా అన్నాడు.

"చూశావుత్రా!— ఈ అలగా జాతివాళ్ళ తత్వం. అదేమో మొగుణ్ణొదిలిపెట్టి పెట్టకుండా, వాడివెనకాల ఈ పోలీసుతో ఎకసక్కాలూ, పకపకలూను! నేను మల్లెపూలు కొనుక్కోమని ఓ రూపాయిస్తుంటే మాత్రం దానికి అభిజాత్యం అడ్డువచ్చింది. వీడేమో లంచాలూ గట్రా పట్టి ప్రమోషను లేక ఇట్లా అఘోరిస్తున్నాడు. 'టీతాగవోయ్' అని ఓ రూపాయిస్తుంటే 'లంచమా సార్?' అంటూ పేద్ద భేషజం.... అసలు సంగతి ఆ త్రీనాట్‌త్రీ గాడికి ఈ రూపాయిబిళ్ళ కంటికి ఆనుంటదు. ఏమంటావ్?"

అనుబంధ కళాశాలల్లో పనిచేసి జీతాలు సరిగారాక జీవితాలను అతి దగ్గరగా చూడడం అలవాటు చేసుకున్న ఆ లెక్చరరు అది కాదన్నట్టు తల అడ్డంగా తిప్పాడు. "ప్రొఫెసర్ అప్పారావ్! నీ ఎస్టిమేట్ తప్పు. వాళ్లు చూపించిన సౌహార్దానికి నువ్వు యిచ్చిన ఇంటర్‌ప్రెటేషన్ ఘోరంగా వుంది!"

"వాళ్ళ మొహం సౌహార్దం! రేపొద్దుటికి ఆ సూట్‌కేసు దొరక్కపోతే, ఇక్కడున్న సర్కిల్ ఇన్‌స్పెక్టరు నాకు తెలుసు. వాడిద్వారా వీడితాట వొలిపిస్తాను. అంతదాకా వ్యవహారం యెందుకని, ఓ రూపాయితో పనయిపోతుందేమోఅని ఓ ట్రయల్ వేశా, కొంచెం వెయిట్ వేశా. ఈ ఎర్రబుర్రలకు తెలుసు బ్రదర్, ఎవరు దొంగలో, ఎవరు కాదో, పట్టుకోవాలనుకుంటే నిముషంలో పట్టుకుంటారు అసలు వ్యక్తుల్ని!"

ప్రొఫెసరు అప్పారావుతో వాగ్వివాదం దేనికని అతని స్నేహితుడు నిద్ర నటించాడు. మర్నాడు ప్రొద్దున్నే వంటినున్న బట్టలన్నీ ఉతికి ఆరేసుకుని చెంబుపెట్టి ఇస్త్రీ చేసుకున్నాడు ప్రొఫెసరు అప్పారావు. పదిగంటలు అయీ అవకుండానే స్నేహితుణ్ణి తీసుకుని టూ టౌన్ పోలీసు స్టేషనుకు వెళ్ళాడు. త్రీనాట్‌త్రీ అప్పుడే వచ్చాడు.

"ఏమయ్యా దొరికిందా సూట్‌కేసు?" ప్రొఫెసరు కంఠంలో అసహనం, కంటిలో అహం.

"అప్పుడేనా సార్? ఇంకా వాకబుచేయడం మొదలెట్టలేదు సార్!"

"రాత్రినుంచి మరేం చేస్తున్నారయ్యా?"

ఆ మాట విన్న త్రీనాట్‌త్రీ వెంకటసామికి ఇప్పుడు నిజంగానే కోపంవచ్చింది.

"కుండల్లో గుర్రాల్తోలుతున్నాం సార్" అన్నాడు దూకుడుగా.

ఆ మాట విన్న ప్రొఫెసరు అప్పారావు మొహం కోపంతో ఎర్రగా జ్వలించింది.

"నీమీద మీ సర్కిల్ ఇన్‌స్పెక్టరుతో రిపోర్టు చేస్తాను. బీ కేర్‌ఫుల్! నా సూట్‌కేసు పోయి పదిహేను గంటలయింది. ఇంతవరకూ ఇన్‌వెస్టిగేషన్ లేదు, ఏంలేదు. నాకు తొడుక్కోను మరో జత గుడ్డల్లేవు. కట్టుకోను లుంగీ లేదు!"

"బజాట్లో రెడీమేడ్ గుడ్డలు ఓ పెయిర్ కొనుక్కోవచ్చు కదుసార్- అదో ప్రాబ్లమా?" హెడ్డు కల్పించుకుంటూ అన్నాడు.

"ఎందుక్కొనుక్కోవాలి! అయినా అట్లా కొనుక్కుంటే, ఇవెక్కడివి అని మా ఆవిడడిగితే నేనేమని సమాధానం చెప్పేది? ఎట్లా ఎకౌంట్ ఫర్ చెయ్యడం?"

ప్రొఫెసరుగారి హెన్‌పెక్ట్‌తనం అర్థమైన ఆయన స్నేహితుడు లోలోపల అయ్యో అనుకున్నాడు.


హెడ్డు మొహం చాటు చేసి నవ్వుకున్నాడు. త్రీనాట్‌త్రీ మొహం మీదే నవ్వేడు.

ఆ నవ్వు చూసిన ప్రొఫెసరు ఇహ అక్కడ ఒక్కక్షణం ఉండలేకపోయాడు. లెక్చరరు స్నేహితుని వేధించి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు దగ్గరకు తీసుకువెళ్ళాడు.

"నా సూట్‌కేసు కొట్టేసిందెవరో త్రీనాట్‌త్రీకి తెలుసుననే నా అనుమానం ఇన్‌స్పెక్టర్! సరిగ్గా ఆరింటికి ఆ పోలీసు అక్కడకు వచ్చాడు. అతగాడికి అక్కడో ప్రియురాలు. అదీ, వాడూ కలిసి చెరుకు రసం తాగుతూ జోకులేసుకుంటారు. నా సూట్‌కేసు పోయిందని నే చెబితే, ఇంతకు పూర్వం నే చూశాను అంటుందా పిల్ల. అంటే ఆ పిల్ల చూస్తుండగానే, ఆ పోలీసు వచ్చిం తర్వాతే నా సూట్‌కేసు ఎవడో కొట్టేశాడన్నమాట. మీరు ఒక్కసారి కొరడా ఝుళిపించండి, ఆ సూట్‌కేసు దొరుకుతుంది. నేను ఒడ్డున పడతాను." అన్నాడు ప్రొఫెసరు అప్పారావు తర్కబద్ధంగా మాట్లాడుతున్న ధోరణిలో.

"త్రీనాట్‌త్రీకి తెలుసునని, యూ ఆర్ ష్యూర్!" సర్కిల్ ఇన్‌స్పెక్టరు రెట్టించాడు.

"కేడీలంతా తనకు తెలుసునని వెంకట




స్వామే గర్వంగా చెప్పాడు. ఐయామ్ కాక్ ష్యూర్ !" ఆ మాటతో క్షణాలమీద శ్రీ నాట్ శ్రీ పోలీసు కానిస్టేబిలు వెంకటస్వామి సర్కిల్ ఇన్‌స్పెక్టరు దొరవారి సముఖంలో హాజరు పెట్టబడ్డాడు.

"ఏరా :...కొడకా! తెలుసుండీ ఎందుకు పట్టుకోలేదురా ఆ కేడీగాణ్ణి? దొంగల్తో షరీకై నావుట్రా దొంగ నాయాలా? తోలు వొలిచేస్తాను ఏమిటనుకుంటున్నావో— ఇరవై నాలుగ్గంటలు టైమిస్తున్నాను. సూట్‌కేసు దొరకాల; సూట్‌కేసులో గుడ్డలు దొరికి తీరాల. దొరక్కపోయినాయో, నిన్ను ష్యూట్ చేసి పారేస్తాను. గెటవుట్."

శ్రీనాట్‌శ్రీ ఆ మాటలు వింటూ తలకాయ వంచుకుని అక్కడే స్థాణువులా నిలబడ్డాడు. దొరవారు గెట్ అవుట్ అన్న తర్వాత శాల్యూట్ కొట్టి, మెల్లిగా కాళ్ళీడ్చుకుంటూ బయటకు వచ్చాడు. వస్తూవస్తూ, కంటిచివరల నుంచి, కుర్చీలో దర్జాగా, ఠీవిగా, మహారాజుగా కూచున్న ప్రొఫెసరు అప్పారావు వేపు చూశాడు దీనంగా, కోపంగా, క్రూరంగా! ఆ సాయంకాలం ఆరు గరీటలకు పోలీసు వెంకటసామి బస్సుస్టాండుకు రాలేదు. గ్గాన పెసునాంబ డ్యూటీ లోంచి దిగడ్డం కూడా అయిపోయింది. ఆమె ఇచ్చట చెరుకురసం అమ్మబడును అన్న బోర్డు దగ్గరకు వచ్చి వంటరిగా నిలబడింది.

"ఏం పిల్లా, ఏరీ మీ కనిస్టేబిలు రాకుమారులుంగారు ?" అప్పలకొండ మేళమాడాడు.

"అదుగో....!" గ్గానపెసూనాంబ దాదాపు పరుగెత్తుతున్నట్టుగా, పోలీసెంకటస్వామికి ఎదురువెళ్ళింది. అతని మెడచుట్టూ రెండుచేతులూ వేసి, "గం టెంతయినాదో తెల్దేటి ?" అన్నది ఆరోపణ స్వరంతో. వెంకటస్వామి జవాబు చెప్పలేదు. లలిత లలితంగావున్న ఆమె చేతుల్ని విడిపించుకుని, "దూరంగా ఉండవే !" అన్నాడు ఈసడింపుగా. గ్నానపెసూనాంబ చిన్నబోయింది. మళ్ళీ తనను తనే పస్తాయించుకుని "ఒన్‌బై టూ సెరుకు రసం !" అంటూ ఆర్డరివ్వబోయింది." ఇయ్యాల నాకొద్దులే, గళాసంతా దానికే ఇచ్చి !" అన్నాడు శ్రీ నాట్ శ్రీ.

"నాకూ వద్దు !"

కొంచెం సేపయింతర్వాత వెంకటస్వామి సిగరెట్టు నోట్లోపెట్టుకుని అగ్గిపెట్టి కోసం తడుముకున్నాడు. ఆమె అగ్గిపుల్ల వెల్గించి అందించింది. ఆ అగ్గి వెలుగులో అతని మొహం నలుపు ఎరుపుల సమ్మిశ్రంగా కనిపించింది.

ఒకటి రెండు పీల్పులయింతర్వాత వెంకటస్వామి కొంచెం చల్లబడ్డట్టు కనిపించాడు.

"ఏటి మావా అసలు సంగతి?" మెల్లిగా అతనికే వినిపించేట్లుగా అడిగింది పెసూనాంబ. అతని కళ్ళల్లోకి కళ్ళుపెట్టి చూసింది. నాలుగు కళ్ళల్లోనూ తడిజీర. మెల్లగా గ్నానపెసూనాంబను దగ్గరకు తీసుకుని, ఆమె నుదుటిమీద ముద్దు పెట్టుకున్నాడు వెంకటస్వామి. ముద్దు పెట్టుకుంటున్నప్పుడు రెండు కళ్ళు మూసుకుంది పెసూనాంబ. కళ్ళు మూసుకుని మనసు వాకిళ్ళు తెరిచి అతను చెప్పేది విన్నది. విని కాసేపు మౌనంగా వూరుకుంది. ఆలోచించుకుంటున్నట్టుగా తల పంకించింది, ఆ తర్వాత "ఏవి మావా నీ సేతులు?" అన్నది.

"ఎందుకే ?"

"సెప్తాగా, సాపు ముందు ఆట్ని !"

వెంకటస్వామి చేతులు రెండూ ముందుకు చాపాడు. తన చెవులకు తళుక్ తళుక్ మంటున్న లోలాకులను తీసి ఆమె అతని అరచేతుల్లో వుంచింది. ఆమె చెవులు ఇప్పుడు బోసిగా వున్నాయి. అతని అరచేతులు ఎర్రగా మెరుస్తున్నాయి.

"ఈటిన్ని అమ్మేసి ఆ పెద్దోళ్ళ ఎర్రపెట్టి కొనుక్కురా మావా!"

"సూట్‌కేసుసరేనే, ఆయన పెట్టి లాంటివి లచ్చలు దొరుకుతాయ్ కాని గుడ్డల మాటేంటి ?" వెంకటస్వామి కంఠం దిగులుగా ధ్వనించింది.

గ్నానపెసూనాంబ ప్రేమగా నవ్వింది. "నా బంగారి మావా! బస్సుస్టాండు యెనకాల పెట్టి దొరికింది. పెట్టి పక్కన మురుక్కాలవుంది. కాలవలో, బురదలో పినిగి వత్తలైన, పీలికలైన సొక్కాలూ, లాగూలూ గురుతునేకుండా పడున్నాయి. ఆట్నిపందులు సింపేసినాయి, కుక్కలు పీలికలు సేసినాయి. ఎలకలు ముక్కలు ముక్కలు సేసినాయి, ఆ పీలికలు, వొత్తలు ముక్కలు ఆ బాబుగోరివి. పెట్టి తీసుకున్న సేతుల్తోనే ఆ ముక్కల్ని ఆ బాబునేరుకోమను. ఇట్టంనేదూ ఇంటికి బయలెళ్ళిపొమ్మను. ముక్కలూ, పీలికలూ, బజార్లో గుట్టలుగుట్టలుగా పోగులెట్టి అమ్ముతుండారు కొనుక్కురా పో !"

గ్నానపెసూనాంబ సెప్పింది విన్న శ్రీ నాట్‌శ్రీ మొహంలోకి మెల్లమెల్లగా జీవకళ వచ్చింది.

"లోలక్కులూ ఇత్తన్నావ్, అయిడియాలూ ఇత్తన్నావ్, నువ్వు దేవతవే, గ్నానమా!" అన్నాడు డగ్గుత్తికతో.

"పో మావా, నీ కట్టం, నాకట్టం కాదేటి?" అతని బరువైన మాటను తేలిగ్గా తీసేసింది గ్నానపెసూనాంబ. "ఇప్పుడు మనం సెరుకు రసం తీసుకుందామా ?"

"ఓ! యస్!! అప్పలకొండా, వన్‌బై టూ రసం ఇచ్చి!" మర్నాడు శ్రీ నాట్ శ్రీ వెంకటస్వామి చూపించిన వీఐపీ బ్రీఫ్ తీసుకుని, ముక్కల్ని పీలికల్ని బురదకొట్టుకుపోయి రంగుపోయిన వాటిని చూసి తెల్లమొహం వేసిన ప్రొఫెసరు అప్పారావును చూసి సర్కిల్ ఇన్‌స్పెక్టరన్నాడు.

"చూశావా ప్రొఫెసర్ - నా డిపార్ట్‌మెంట్ సామర్థ్యం!! ముప్ఫై ఆరుగంటల్లో నీ వస్తువులు నీ కియ్యగలిగాం. ఆఫ్‌కోర్స్! ఆ దొంగ వెధవ-నీ బ్రీఫ్ తెరిచిం తర్వాత అందులో క్యాష్ లేకపోవడంతో, నీ గుడ్డల్ని కాలవలో పారేశాడు, పాడుచేశాడు. లేకపోతే ఇన్‌టాక్ట్‌గా అవీ నీకు దక్కేవి. ఏమైతే ఏం - శ్రీనాట్‌శ్రీకి నువు థాంక్స్ చెప్పాలి!"

ఏడవలేక నవ్వుతున్నట్టుగా 'థ్యాంక్యూ!' అనాన్నడు ప్రొఫెసరు అప్పారావు.

పోలీసు వెంకటస్వామి పైకి సీరియస్‌గా మొహంపెట్టి లోలోపల తనను చూసి తను జాలిగా నవ్వుకున్నాడు. ●